మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ కొండల్ రెడ్డి

సమావేశంలో పాల్గొన్న కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు

రూ.5 కోట్ల 45 లక్షలతో
అభివృద్ధి పనులు

- కౌన్సిల్ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదం

ఘట్‌కేసర్, డిసెంబర్ 19 (ఆంధ్రప్రభ) : పోచారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అధ్యక్షతన గురువారం సాధారణ సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రూ.5 కోట్ల 45 లక్షల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడానికి కౌన్సిల్ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ముందుగా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన 8వ వార్డు కౌన్సిలర్ బైరా హిమ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మరమత్తులు, పారిశుధ్య సిబ్బంది పని ముట్లు, సామాగ్రి కొనుగోలు, స్వచ్ఛ సర్వేక్షన్, ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రానికి మెయింటెనెన్స్, స్టేషనరీ కొనుగోలు, మున్సిపల్‌లో కొత్తగా విలీనమైన గ్రామాల సిబ్బంది జీతాలు మొత్తం 5 కోట్ల 45 లక్షల పనులకు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. అనంతరం అన్ని వార్డులలో సమస్యలపై చర్చించారు. యంనంపేటలోని శ్రీనిధి కాలేజ్, రాక్ ఉడ్ పాఠశాలల టాక్స్ రీ అసెస్‌మెంట్ చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కొండల్ రెడ్డితో పాటు వైస్ చైర్మన్ రెడ్డియా నాయక్, కమీషనర్ వీరా రెడ్డి, కౌన్సిలర్స్ గోంగళ్ళ మహేష్, నర్రి ధనలక్ష్మి, చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, అకిటి శైలజ, మెట్టు బల్‌రెడ్డి, బాలగోని వెంకటేష్ గౌడ్, బెజ్జంకి హరిప్రసాద్ రావు, నల్లవెల్లి లక్ష్మి, సామల శ్రీలత, సుర్వి రవీందర్ గౌడ్, అబ్బవతి సరిత, మోటుపల్లి పోచమ్మ, సుర్వి సుధాలక్ష్మి, బద్దం మమత, కో-ఆప్షన్ సభ్యులు అక్రమ్ అలీ, దాసరి శంకర్, మేనేజర్ అంజన్ రెడ్డి, ఏఈ మహిపాల్, మున్సిపల్ సిబ్బంది, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

పన్నుల రాబడిపై
విద్యార్థులకు అవగాహన

కళాశాలలో వన్ డే వర్క్ షాప్ నిర్వహించిన దృశ్యం

శామీర్ పేట, డిసెంబర్ 19 (ఆంధ్రప్రభ) : ప్రభుత్వ రాబడి పన్నులపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. గురువారం శామీర్ పేటలోని తెలంగాణ సంఘీక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రభుత్వ ఆదాయంపై వివరణ అనే అంశంపై వన్ డే వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల కామర్స్ డిపార్ట్‌మెంట్ హెడ్ వైడి రాజ్యలక్ష్మి ప్రారంభించారు. దీనిలో భాగంగా కళాశాల కామర్స్ లెక్చరర్స్ పి.అనుపమ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదాయం డైరక్ట్ అండ్ ఇన్ డైరెక్ట్ టాక్స్‌లను వివరించారు. డాక్టర్ ఎన్.ఇందిరా ప్రసాద్ తెలంగాణ గవర్నమెంట్ బడ్జెట్‌ను గురించి వివరించారు. విద్యార్థులు పలు అంశాలపైన సందేహాలను అడుగగా పి.స్రవంతి కుమారి సందేహ నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ చేతన, అకాడమిక్ వైస్ ప్రిన్సిపల్ స్రవంతి, కళాశాలలోని వివిధ డిపార్ట్‌మెంట్ లెక్చరర్స్ ధనవేణి, రాధిక, సంధ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంస్కృతి టౌన్‌షిప్ అభివృద్ధికి అన్ని విధాల కృషి

- బెజ్జంకి హరిప్రసాద్ రావు

ప్యానల్ అభ్యర్థులను పరిచయం చేస్తున్న ప్రెసిడెంట్ అభ్యర్థి బెజ్జంకి హరి ప్రసాద్ రావు

ఘట్‌కేసర్, డిసెంబర్ 19 (ఆంధ్రప్రభ) : సంస్కృతి టౌన్‌షిప్ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానని ప్రెసిడెంట్ అభ్యర్థి బెజ్జంకి హరిప్రసాద్ రావు అన్నారు. గురువారం టౌన్‌షిప్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ... ఈ నెల 22వ తేదీన సంస్కృతి టౌన్‌షిప్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసే తమ ప్యానెల్ అభ్యర్థులను పరిచయం చేశారు. అభివృద్ధి కోసం రాజకీయ పార్టీలకు అతీతంగా అభ్యర్థులను ఎంపిక చేసినట్లు చెప్పారు. 20 ఏళ్ల కాలంలో ఎన్నికల్లో పోటీ చేసి గెలిచామే తప్ప అభివృద్ధి విషయంలో కొంత వెనుకపడ్డామన్నారు. కొందరు ఒంటెద్దు పోకడ వల్ల అభివృద్ధికి నోచుకోలేదన్నారు. రాజకీయాలను పక్కనపెట్టి ఈసారి కేవలం టౌన్‌షిప్ అభివృద్ధి కోసమే కృషి చేసే అభ్యర్థులతో ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్ల తెలిపారు. తమ ప్యానెల్ గెలుపొందిన తర్వాత ఎన్నికల ప్రచారంలో మొదటి ఎజెండా అంశం టౌన్‌షిప్‌లో శాశ్వత వాణిజ్య భవన సముదాయ నిర్మాణంతో పాటు ఇచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తామని పేర్కొన్నారు. సంస్కృతి టౌన్‌షిప్‌లో 2080 ఫ్లాట్స్ ఉండగా 1650 ఓనర్లు మాత్రమే ఓటు వేసే అర్హత కలిగి ఉన్నారన్నారు. అన్ని పార్టీల నాయకుల మద్దతుతో ఈసారి ఎన్నికల్లో విజయం సాధిస్తాం అని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఎన్నికలలో పోటీ చేసే తమ ప్యానెల్ అభ్యర్థులను పరిచయం చేశారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నరసింహారెడ్డి, కెఎస్ఆర్ మూర్తి, రజనీకాంత్, వెంకట్ రెడ్డి, సరిత, జోగేశ్వరరావు, ప్రతిభ, ప్రగతి, కొండయ్య, శ్రీనివాస్, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

అదృశ్యమైన తన్నీరు పుల్లయ్య

ఘట్‌కేసర్, డిసెంబర్ 19 (ఆంధ్రప్రభ) : తన్నీరు పుల్లయ్య (50) అనే వ్యక్తి అనారోగ్యంతో (పక్షవాతం) ఇంట్లోనే ఉంటున్నాడు. ఈ నెల 8వ తేదీన రాత్రి భార్యతో గొడవపడి 9వ తేదీన ఉదయం ఎవరికి చెప్పకుండా ఇంటి నుండి వెళ్ళాడు. తనకు ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ వస్తుందని వరుసకు కుమారుడైన రామాంజనేయులు గురువారం చౌదరిగుడాలో విలేకరుల సమావేశంలో తెలిపాడు. ప్రస్తుతం అతను బోడుప్పల్ బొమ్మక్ శంకరయ్య కాలనీలో నివాసం ఉంటున్నట్లు తెలిపారు. ఫోటోలో కనిపిస్తున్న వ్యక్తి పుల్లయ్య ఎక్కడైనా కనిపిస్తే 955044167, 9000407694, 6281135923 ఈ ఫోన్ నెంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ విషయమై పోలీసులకు కూడా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

IN THE COURT OF THE HON'BLE IV ADDL. JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT L.B.NAGAR
O.S. No. 820 OF 2024
Between:
Vemuri Sita & Others ...Plaintiffs
And
Tahsildar, Saroornagar & Anr ...Defendants
To
1. The Tahsildar,
Saroornagar Mandal,
Saroornagar, Hyderabad
2. ALL CONCERNED
Please take notice that my client has filed the above Suit for declaration of legal heirs of Late Vemuri Lakshminarayana Sarma and the Hon'ble court was pleased to order notice by publication. The matter is posted to 09.01.2025. Please note to appear either in person or through counsel on the said date by 10.30 am before the IV Addl. Junior Civil Judge, Ranga Reddy District, at L.B.Nagar on 09.01.2025, else the court shall proceed in the matter.
Take Notice accordingly.
Sd/-**N.V.ANANTHA KRISHNA,** Advocate
Plot No. 80, Sri Sai Nagar, Road No.4, Opp. Sri Saibaba Temple, Nagole Post, Hyderabad 500 068
Phone: 9246531895

రాజబొల్లారం తండాలో
పశువైద్య శిబిరం

- డాక్టర్ గురుమూర్తి

మేకలకు వాక్సినేషన్ చేస్తున్న మాజీ సర్పంచ్ మాంగ్య నాయక్

మేడ్చల్, డిసెంబర్ 19 (ఆంధ్రప్రభ): మండలంలోని రాజబొల్లారం తాండాలో డీజిల్ డీఏ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని పశుసంవర్ధక శాఖ డాక్టర్ గురుమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులు చూడి పరీక్ష గర్భకోశ వ్యాధి ట్రీట్‌మెంట్ లేదా ఆర్టిఫిషియల్ ఇన్సర్మేషన్ చేయడం, దూడలకు నట్టల మందులు ఇచ్చి సాధారణ చికిత్స నిర్వ హించడం జరిగిందని ఆయన చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో పాడి పశువుల రైతులు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే పశు వైద్య శిబిరానికి దూడలను తీసుకు వచ్చి వ్యాక్సినేషన్ చేయించాలని డాక్టర్ గురుమూర్తి సూచించారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర రహమతుల్లా రామకృష్ణ బి.గణేష్, శ్రీను, డి.తిరుపతిలతో పాటు మాజీ సర్పంచ్ మాంగ్య నాయక్, రైతులు గోపాల్, ఎం.ప్రకాష్, రమేష్, ఎం. రాజు, లక్ష్మణ్, తిరుపతి, ఎం.గోపాల్, ఎం.శ్యామల తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి 2వ వార్షికోత్సవ పూజలు

శామీర్ పేట, డిసెంబర్ 19 (ఆంధ్రప్రభ) : శామీర్ పేటలో బొడ్రాయి (నాభి) రెండవ వార్షికోత్సవ పూజలను ఎంతో ఘనంగా నిర్వహించారు. గురువారం మండలకేంద్రం శామీర్ పేటలోని బొడ్రాయి రెండవ వార్షికోత్సవ పూజలను శివాలయం ప్రధాన అర్చకులు గడియారం మురళీధర్ శర్మ పర్యవేక్షణలో జరిగింది. వేద బ్రాహ్మణుల మంత్రోచ్చరణల మధ్య శామీర్ పేట కట్ట మైసమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పూజలను నిర్వహించారు. వేడుకల్లో ముందుగా గణపతి పూజ చేసి అనంతరం గణపతి హోమం, నాభిశిలకు అభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, కట్ట మైసమ్మ ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికీ వారిచే సర్దుబాటు చేయబడ లేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం చేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలుపొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 30.12.2024న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీత లతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

క్ర. సం	శాఖ	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు	తండ్రి/ భర్త లేదా భార్య పేరు	చిరునామా	ఖాతా తెరచిన తేది	చెల్లించవలసిన మొత్తం
1.	జూబ్లీహిల్స్	103942512692	పాసల సుప్రియ	తండ్రి సిహయ్య	5-8/2, జ్ఞానపూర్, గౌడవెల్లి, కె.వి.రంగారెడ్డి, తెలంగాణ -501 401	16-08-2024	1285102.46

వేలం తేది : 30.12.2024న మ॥03.00గం॥లకు

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్